
## 12 గ్రామపంచాయతీలతో నూతనంగా చేవెళ్ల మున్సిపాలిటీ

**చేవెళ్ళ, డిసెంబరు 24, ప్రభాతవార్త:** 12 గ్రామపంచాయతీలతో నూతనంగా చేవెళ్ల మున్సిపాలీటిని ఏర్పాటుచేశామని, గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పలువిషయాలను వెల్లడించారు. చేవెళ్లప్రాంతం మరింతగా అభివృద్ధి చెందాలంటే చేవెళ్లను మున్సిపాలిటీగా మార్చాలని పలువురు నాయకులు, ప్రజలు కోరారని, ఇందుకు అనుగుణంగానే చేవెళ్లను మున్సిపాలిటీగా మార్చామన్నారు. చేవెళ్ల గ్రామపంచాయతీతో పాటు దామరిగిద్ద, ఇబ్రహింపల్లి, రామన్నగూడ, దేవునిఎర్రవల్లి, కెసారం, మల్కాపూర్, ఉరెళ్ల, పల్గుట్ట, కందవాడ, మల్లారెడ్డిగూడ, పామెన గ్రామాలను కలిపి చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కోసం ఏర్పాట్లు పూర్తిచేశామని, రెండురోజుల్లో జీఓ ఉత్తర్వులు వెలువడనున్నాయన్నారు. చేవెళ్ల మండలకేంద్రానికి సుమారు 5 నుండి 7కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను కలుపుతూ చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పాటుకానుంది. గతంలో ఎన్నికలముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. చేవెళ్ల పరిసరాల్లోని గ్రామాలను పట్టణాలుగా మరింతగా అభివృద్ధి చేసిందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఆత్మధ్యానంతో ఆనందమయ జీవితం

పరిమళ పత్రీజీ

**కడ్తాల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఆత్మధ్యానంతో ఆనందమయజీవితం. ప్రతి ఒక్కరూ శాకాహార ప్రియులై ప్రతిరోజూ ధ్యానంచేయాలని ప్రపంచ ధ్యానగురువు కీర్తిశేషులు బ్రహ్మర్షి సుభాష్‌పత్రీజీ కుమార్తె పరిమళపత్రీజీ అన్నారు. కడ్తాల్‌మండలం అన్మాస్‌పల్లి గ్రామసమీపంలో కైలాసపురి మహేశ్వరం మహాపిరమిడ్ ప్రాంగణంలో ధ్యానమహాయాగం మహోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. ఈవేడుకల్లో మంగళవారం ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు నిర్వహించిన పాతకాల సంగీతధ్యానంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈసందర్భంగా పరిమళపత్రీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుటుంబం, సమాజంలో స్నేహపూర్వకంగా ఉండాలని, నిత్యంధ్యానంతో ఏకాగ్రత పెంపొందించడంతోపాటు మానసికప్రశాంతత లభిస్తుందని అన్నారు. శ్వాసమీద ధ్యాసే ధ్యానమని ధ్యానంతో ప్రశాంతత సిద్ధిస్తుందని అన్నారు. అనంతరం మైత్రయ్య కళాక్షేత్రం కళాకారులు చేసిన నిత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విన్యాసాలు ధ్యానులను ఎంతగానో అలరించాయి.

## అధికార దాహంతో విర్ర వీగుతున్న అమిత్ షా

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మీడియాతో మాట్లాడుతున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
బాధ్యతాయుతమైన కేంద్ర హోంశాఖ మంత్రి పదవిలో ఉంటూ భారతప్రజల మధ్య వైషమ్యాలు నెలకొల్పేవిధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలను చేసిన భారత హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే పదవినుండి బర్తరఫ్ చేయాలని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ డిమాండ్‌చేశారు. మంగళవారం షాద్‌నగర్ నుండి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆరుమండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రంగారెడ్డి జిల్లాకలెక్టరేట్ కార్యాలయానికి తరలివెళ్లారు. రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి నేతృత్వంలో అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీచైర్‌పర్సన్ తీగల అనితరెడ్డి తదితర జిల్లా ముఖ్యనాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా నిరసన ర్యాలీప్రదర్శనతో హోరెత్తించారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి మెమోరాండం అందించారు. భారతరాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖరాసి జిల్లాకలెక్టర్‌కు పంపించాలని అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, నియోజకవర్గ మండలపార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, జంగ నరసింహ్మ యాదవ్, చలివేంద్రంపల్లి రాజు, శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొమ్ము కృష్ణ, సింగారం సుదర్శన్, శ్రీనునాయక్, ముబారఖ అలీఖాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు అవగాహన కల్పించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:**
డిజిటల్ విధానము, వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ప్రతిసంవత్సరం డిసెంబర్ 24న జరుపుకొనే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పనిచేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవంపై అవగాహన కల్పిస్తూనే వారి యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సిడబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు,కొలతలశాఖ జిల్లా అధికారి రియాజ్, చౌకధరల దుకాణాలసంఘం జిల్లా అధ్యక్షుడు జూకారెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రాక

**కొడంగల్, డిసెంబర్‌రు 24, ప్రభాతవార్త:**
మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు రానున్నారు. రాష్ట్రంలో సంచలనంరేపిన లగచర్ల ఘటనలో నిందితుడిగా ఉన్న మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి నాంపల్లి ప్రత్యేకకోర్టు బెయిల్ మంజూరుచేసిన విషయం విదితమే. అయితే కోర్టు ఆదేశాలమేరకు ప్రతి బుధవారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో హజరుకావాల్సి ఉంది. ఈనేపథ్యంలో బుధవారం ఉదయం 11గంటలకు నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ రానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. అక్కడి నుంచి కొడంగల్ వచ్చి కార్యకర్తలను కలుస్తారని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## పార్కు స్థలాన్ని రక్షించాలి

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి



మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**మేడ్చల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మేడ్చల్ మున్సిపల్ 1వ వార్డు పరిధిలోని శ్రీశ్రీనివాసనగర్ కాలనీ పార్కుస్థలాన్ని కాపాడాలని కోరుతూ ఆ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్‌లోని సర్వే నెంబర్ 74లో ఏర్పాటుచేసిన ఈకాలనీలో లే అవుట్‌లోని 52వ ప్లాట్‌ను పార్కు స్థలంగా ఏర్పాటుచేసి నాడు గ్రామపంచాయతీకి అప్పజెప్పారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈ స్థలాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానంతో ఓ ప్రైవేట్ వ్యక్తికి నష్టపరిహారం కింద కట్టబెట్టగా అనంతరం అతను మరొకరికి అమ్ముకున్నాడని తెలిపారు. గ్రామపంచాయతీగా ఉన్న మేడ్చల్ మున్సిపాలిటీగా మారడంతో ఆతీర్మానాన్ని పంచాయతీ రద్దుచేయడంతో ఆస్థలం మున్సిపల్ రికార్డులో పార్కుగా నమోదై ఉండగా సోమవారం సదరు వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా అక్కడ నిర్మాణానికి భూమిపూజ చేశాడని పేర్కొన్నారు. ఈపార్కుస్థలాన్ని కాపాడి కాలనీప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకుడు శ్రవణ్ కుమార్, కాలనీవాసులు ప్రదీప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్ శర్మ, సంతోష్, ఆనంద్, స్వామి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో?

- ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా ఫలితం శూన్యం
- ఇబ్రహీంపట్నం ప్రధాన రోడ్లల్లో విపరీతంగా పెరిగిన ట్రాఫిక్
- ట్రాఫిక్ పోలీసులపై సర్వత్ర విమర్శలు



మంచాల్ వెళ్లే రోడ్డులో భారీ వాహనాలు రోడ్డుపై నిలువడంతో స్తంభించిన ట్రాఫిక్




సాగర్ ప్రధాన రహదారిపై చలాన్లు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో ట్రాఫక్ సమస్య రోజు రోజుకు జటిలమవుతోంది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపార సముదాయాల ముందు వాహనాలు నిలపడంతో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. పోలీసులు వ్యాపారసంస్థల నిర్వాహకులకు పలుమార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా తీరు మారలేదు. ఆయా దుకాణాల్లోకి వచ్చిన ప్రజలు రోడ్లపైనే వాహనాల పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. దీంతో పాదచారులు, వాహనదారులు ట్రాఫిక్ సమస్యలు ఎప్పుడు తీరతాయోనని ఎదురుచూస్తున్నారు.

**ట్రాఫిక్ సమస్య రోడ్లల్లోనే..**

ఇబ్రహీంపట్నం ప్రధానకూడలి నుండి మంచాల, తహసీల్దార్ కార్యాలయం రోడ్లల్లో ఉదయం నుండి రాత్రివరకు తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. మంచాల్, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో నడిరోడ్డు వరకు ఆటోలు, జీపులు గంటలకొద్దీ నిలుపడంతో అటుగా పోయే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేకాకుండా మంచాల్, తహసీల్దార్ కార్యాలయం రోడ్డుకు ఇరువైపుల పెద్దపెద్ద వ్యాపారసంస్థలు, మల్టీ స్పెషాలిటీ దవాఖానాలు ఉన్నాయి. కాని ఆయా వ్యాపారసంస్థల్లోకి వచ్చే ప్రజలు పార్కింగ్ చేసుకోవడానికి కనీసం భవనాల యజమానులు పార్కింగ్ స్థలాన్ని కూడా కేటాయించలేదు. కొన్ని వ్యాపార సంస్థల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నా ఆ స్థలాలను అద్దెలకు ఇవ్వడంతో వాహనదారులు రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో పట్టణవాసులు నరకం చూస్తున్నారు.

**టార్గెట్లపైనే ఫోకస్..**

రోడ్డుపై ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా చూడడం ట్రాఫిక్ పోలీసుల ప్రధానవిధి. కాని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల తీరే వేరు. ఉదయం డ్యూటీకి వచ్చామా..ఉన్నతాధికారులు పెట్టిన టార్గెట్ ఫైన్లు కొట్టామా అన్న చందంగా ట్రాఫిక్ పోలీసుల తీరు మారింది. ఇబ్రహీంపట్నంలోని మంచాల, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో ట్రాఫిక్ ఎలా ఉన్నా వారికి అవసరంలేదు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా,రోడ్లపై వాహనాలు ఎంతసేపు నిలిచిపోయినా మౌనంగా ఉంటున్నారు. సెల్‌ఫోన్లు, కెమెరాలు, ట్యాబ్‌లు చేతిలో ఉంటే చాలు మా పనైపోతుంది అనుకుంటున్నారు. ఇప్పటికైనా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు తీరు మార్చుకొని మంచాల, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి..**

**- కనుగుల మహేష్, బిఆర్ఎస్వీ నాయకులు, ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని మంచాల, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో నిత్యం ట్రాఫిక్ పోలీసులు గస్తీ కాస్తే కాస్త ట్రాఫిక్ సమస్య తీరుతుంది. అదేవిధంగా పార్కింగ్ స్థలం కేటాయించని ఆయా వ్యాపారసంస్థల నిర్వాహకులపై మున్సిపాలిటీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి చర్యలు తీసుకుంటే కొంతమేర ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుంది.

**బైపాస్ రోడ్డు నిర్మించాలి..**

**- చింతకింది వీరేష్, వాహనదారుడు, నోముల**

మున్సిపాలిటీ మధ్య నుంచి భారీవాహనాలు వెళ్లడం వల్ల విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాలు నివారించొచ్చు. పాలకులు దృష్టిసారించి బైపాస్ రోడ్డు నిర్మించాలి. అదేవిధంగా ప్రధాన కూడలినుండి మంచాల, తహసీల్దార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్లను వెడల్పు చేయాలి.

## పెరిగిన రద్దీ....వసతులు కరవు

-బస్టాండ్‌లో కనీస అవసరాలకు ప్రయాణికుల పాట్లు
-మహిళా సంఘాల చేతికి నిర్మాణాల అప్పగింత?
-పాలకులు పట్టించుకోవాలి




బస్టాండ్‌లోని అరకొర మూత్రశాల, మరుగుదొడ్ల భవనం

**ఆమనగల్లు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
ఆమనగల్లు బస్టాండ్‌లో కనీస అవసరాలు తీర్చుకోవడానికి ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన మరుగుదొడ్ల వసతి పెరిగినా ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడంలేదు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్రయాణికుల సంఖ్యకనుగుణంగా నేడు మూత్రశాలలు, మరుగుదొడ్ల విస్తరణ లేకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిపోయింది. పాలకులు, ఆర్టీసీ అధికారులు చొరవ చూపవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే... నాలుగు మండలాల ముఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ విస్తరణకు నోచుకోలేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలబస్సులు వేలసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఆర్టీసీకి ఆదాయం సమకూరుస్తుంది. చుట్టుప్రక్కల ప్రాంతాలతోపాటు దూరప్రాంతాల నుండి ప్రయాణికులు బస్టాండ్ కేంద్రంగా ప్రయాణాలు సాగిస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మిపథకంతో ప్రయాణికుల రద్దీ మరింతగా పెరిగింది. దీంతో మరుగుదొడ్ల కొరత స్పష్టంగా ఎదురవుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆదాయం తప్ప అవసరాలు తీర్చడంపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించలేకపోవడంతో దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు, మూత్రశాలలు ప్రయాణికులకు తీవ్రంగా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. చిన్నదిగా మారిన మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతులు అవసరాలు తీర్చుకోవడానికి చాలాసేపు నిరీక్షించవలసి వస్తుందని పలువురులు మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఏర్పాటుచేసిన నీటివసతి కూడా సరిపోకపోవడంతో మరుగుదొడ్లు నిర్వహణకు సక్రమంగా నోచుకోలేక తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో చుట్టుప్రక్కల ప్రాంతాలప్రజలతో పాటు ప్రయాణికులు ముక్కులు మూసుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల పాట్లు పట్టని ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**స్థలం ఉంది విస్తరించండి.....**

బస్టాండ్-ప్రభుత్వ పాఠశాల మధ్యలో ప్రస్తుతం ప్రయాణికుల ప్రాంగణం వెనుక భాగంలో ఆర్టీసీకి సంబంధించిన స్థలం కొంత ఖాళీగా ఉంది. ప్రస్తుతం అది వృధాగా ఉంది. ప్రయాణికుల కనీస అవసరాలు తీర్చుకోవడానికి ప్రస్తుతం ఉన్న సులభ్‌కాంప్లెక్స్ కలుపుకుని మరికొంతగా విస్తరిస్తే ప్రయాణికులు కనీస అవసరాలు తీర్చుకోవడానికి అనువుగా ఉంటుందని ప్రజలు, ప్రయాణికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలతోపాటు బస్టాండ్ విస్తరణకు కూడా ఈస్థలం అక్కరకు వస్తుందంటున్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డును తొలగించి సమీపంలోని తాత్కాలిక అద్దెలకు ఇచ్చిన డబ్బాలను వెనుకకు తరలిస్తే బస్టాండ్ కాస్త విస్తరణకు నోచుకుంటుందని అంటున్నారు. బస్టాండ్ ఖాళీ స్థలాన్ని వినియోగించుకునే విషయంపై పాలకులు దృష్టి సారించి ఆర్టీసీ అధికారులతో చర్చించాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## సర్వేను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్

గ్రామాలను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



ఇందిరమ్మ ఇళ్లసర్వే మొబైల్‌యాప్ తీరును పరిశీలించిన మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
లక్ష్మాపూర్, లింగాపూర్‌తండా గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా జరుగుతున్న అధికారుల పనితీరును మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నవారితో అధికారులు, సిబ్బంది సౌమ్యంగా మాట్లాడాలని, డాక్యుమెంట్ల వివరాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, లింగాపూర్‌తండా గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ లక్ష్మాపూర్, లింగాపూర్‌తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులతో అధికారులు సౌమ్యంగా, ప్రశాంతంగా మాట్లాడి వివరాలను సేకరించి పరిశీలించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్నిపూర్తి అయినట్లు, పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే మొబైల్‌యాప్ తీరును, నమోదుతీరును ఎంపిడిఓ వత్సలదేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు సేవ్ కావటానికి చాలా సమయం పడుతుందని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించటంతో యాప్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగినచర్యలు తీసుకుంటామన్నారు. ఈకలెక్టర్ పర్యటనతో ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, ఎంపిడిఓ వత్సలదేవి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
క్రిస్మస్‌పండుగ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య క్రైస్తవ సోదరసోదరీమణులు ఘనంగా జరుపుకోవాలని మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ సూచించారు. క్రైస్తవ సోదరసోదరీమణులకు కలెక్టర్ క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్‌జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకొనే క్రిస్మస్‌పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించి జరుపుకుంటారని అన్నారు. జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు. సాటిమనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కల్గి ఉండటమే యేసుక్రీస్తు అందరికీ ప్రబోధించారని దీనిని అనుసరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## జిల్లాకలెక్టరేట్ ముందు సమగ్రశిక్ష ఉద్యోగుల భిక్షాటన



నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
జిల్లా సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని, పరిష్కరించటానికి కృషిచేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ధర్నాలు, సమ్మెలు వద్దని ప్రభుత్వం స్పందిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్ ముందు జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెలోభాగంగా 15వరోజున భిక్షాటన చేస్తుండగా కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన జిల్లా సమగ్ర ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగులు వినతిపత్రాన్ని వజ్రేశ్‌యాదవ్‌కు అందజేశారు. మీసమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకవెళ్తానని, రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నందున మీ నుంచి ప్రతినిధులు కొందరు వస్తే సిఎం దృష్టికి తీసువెళ్లటం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం మీసమస్యలను కూడా సిఎందృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం జరిగేలా చూస్తానని తోటకూర వజ్రేశ్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్ కమిటీమెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ ఎఎంసిచైర్మన్ బి.నర్సింలు యాదవ్, తూంకుంట మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు, పలువురు కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రామసింహాల వీరంగం

**నందిగామ డిసెంబరు 24, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం సుమారు ఐదేళ్ల బాలికపై వీధికుక్కలు దాడిచేశాయి. తీవ్రంగా గాయాలపాలైన బాలిక ఏడుస్తూ రోడ్ వెంబడి వెళ్తుండగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈపాప బీహార్‌రాష్ట్రానికి చెందిన వలసకూలి కుమార్తెగా గుర్తించారు. ఇదిలా ఉంటే స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం వద్ద అంచు (7), సచిన్ (7) ఇరువురు బాలురుసైతం గ్రామసింహాల బారినపడినట్లు, వీరికి నందిగామ స్థానిక ఆసుపత్రిలో వైద్యం నిర్వహించి పంపినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. వీధికుక్కల వీరంగంతో చుట్టుపక్కల పరిసరప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రెచ్చిపోతున్న వీధికుక్కల బారినుండి కాపాడాలని గ్రామీణులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

## వాజ్‌పేయి శతజయంతి..రామోజీ క్రికెట్ ట్రోఫీ

-నేడు ఎంపీ ఈటల, ఎమ్మెల్యే కాలేరు రాక



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రామోజీ, బిక్కునాయక్

**ఘట్‌కేసర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు కష్టపడి రాణిస్తే భవిష్యత్తులో క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ సమీపంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా రామోజీ క్రికెట్ ట్రోఫి టోర్నమెంట్‌ను నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ ఆధ్వర్యంలో ఇక్కడ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మొదటి రోజు బిక్కునాయక్, రామోజీలు క్రీడాకారులను పరిచయం చేసుకొని మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. నాలుగు జట్లలో సర్దార్ వల్లబాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్, చత్రపతి శివాజీ, భగత్‌సింగ్ జట్లు పాల్గొన్నారు. ఫైనల్‌లో సుభాష్‌చంద్రబోస్ జట్టుపై చత్రపతి శివాజీ జట్టు 4 పరుగుల తేడాలో గెలుపొందింది. బుధవారం గెలుపొందిన జట్టుకు రూ.15 వేలు నగదు బహుమతి అందజేస్తారని నిర్వహకులు తెలిపారు. ఎదులాబాద్‌లో బుధవారం జరిగే వాజ్‌పేయి శతజయంతి, అమరుల స్మారక స్థూపం ఆవిష్కరణకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కోదండరామ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతబత్తిని స్టీవెన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్, సామాజిక సేవకులు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు సామల అమరేందర్, బింగి రాజేందర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ బింగి యుగంధర్‌గౌడ్, పూస భానుచందర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని వినతి



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు యాదయ్య, సబిత

**ఘట్‌కేసర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు చింతల యాదయ్య, నార్కట్‌పల్లి సబితలు మంగళవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ బి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్ గ్రామాల్లో వీధిదీపాలు సరిగా లేవని, పలు చోట్ల చెత్తాచెదారం విచ్చలవిడిగా పారవేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని వారు కోరారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కట్టుబడి ఉన్నా



ఎమ్మెల్యే శంకర్‌కు సమస్యలను వివరిస్తున్న ప్రతినిధులు

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** వాస్తవాలను ప్రతిబింబించే మీడియా సమాజంలో హుందాగా ఉండాలని.. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా మీడియాలో కొంత మార్పు ఉండాలని, మీడియా అంటే తనకు ఎంతో గౌరవమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ ప్రింట్ మీడియా మెయిన్ స్ట్రీమ్ అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఆధ్వర్యంలో స్థానిక ప్రింట్ మీడియా సీనియర్ జర్నలిస్టులు ప్రత్యేక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ దినపత్రికలకు సంబంధించిన స్థానిక సీనియర్ జర్నలిస్టులు ఎం.డి.ఖాజాపాష (కేపీ), కస్తూరి రంగనాథ్, సంజీవ్ కుమార్, కొండె కృష్ణ, లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, భాస్కర్, నరేష్, సురేష్ తదితరులు హాజరయ్యారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానాకి ఎంతో అవసరం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



విద్యార్థులతో కరచాలనం చేస్తున్న బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలోని మరియారాణి స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న తెలంగాణ చౌక్ బాల్ ఆటల పోటీల కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. యూనిఫార్మ్ ఉద్యోగంలో చేరే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో నడవకుండా చదువు, క్రీడలపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోటు పుస్తకాల పంపిణీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డిని స్కూల్ ఫాదర్ శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కాలేజ్‌లో అంతర్జాతీయ కాంతి దినోత్సవం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజ్, తెలంగాణ సైన్స్ ఫెయిర్ అకాడమీ, టీఎస్‌ఎఫ్‌ఏ సంయుక్తంగా అంతర్జాతీయ కాంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని డే ఆఫ్ లైట్స్, ఆప్టిక్స, అండ్ లేజర్' అనే ఒక రోజు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో విజ్ఞానం, సాంకేతికత, సుస్థిర అభివృద్ధిలో కాంతి రూపాంతరత పాత్రను జరుపుకున్నారు. కమ్యూనికేషన్, బయోటెక్నాలజీ, ఎనర్జీ వంటి రంగాలలో దాని అన్వయాలపై ముఖ్యంగా దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎఫ్‌ఐడీసీ ప్రముఖ నిపుణులు డాక్టర్ కె. బాలసుబ్రహ్మణ్యన్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. పాండిచ్చేరి యూనివర్శిటీ ప్రొఫెసర్ జె సెంతిల్ సెల్వన్ అతిథిగా హాజరయ్యారు.
ముఖ్యతిథిగా హాజరైన సుబ్రమణ్యన్ మాట్లాడుతూ, కాంతిపై ఆధారపడి ఉన్న సాంకేతికతల అభివృద్ధి కోసం అంతర్జాతీయ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను ప్రేరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జె.వి.ఆర్ రవీంద్ర ప్రారంభించి, ఇలాంటి కార్యక్రమాలు ఆవిష్కరణ, సహకారానికి ఎంత అవసరమో వివరించారు. ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం వేదికగా ఉన్న ఈ వర్క్‌షాప్ కాంతి, ఆప్టిక్స్, లేజర్స్ యొక్క ఆచరణీయ అన్వయాలను చూపిస్తూ తమ సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. విజేతలలో 'బ్యాటరీ చార్జర్ విత్ సోలార్ ట్రాకర్' ప్రాజెక్టుకు జి.ఆదిత్య, వై.సుమంత్, సి.కిరణ్, ఆర్.శరత్ కుమార్ మొదటి బహుమతి గెలుచుకున్నారు. 'ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ ప్రాజెక్టుకు ఎన్.పవన్, జి.శ్రీశాంత్, పి.శ్రీజన్, ఎన్.కృష్ణ రెండవ బహుమతి పొందారు. అదనంగా బయో ఫోటోనిక్స్ లైట్ ఇన్ ది సర్వీస్ ఆఫ్ లైఫ్ ప్రాజెక్టుకు రిషిక పసుపులేటి, 'ది రోల్ ఆఫ్ లేజర్ ఇన్ బయోమెడికల్ అప్లికేషన్స్ ప్రెసిషన్,




కాంతి దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎన్‌ఎఫ్‌ఐడీసీ నిపుణులు డాక్టర్

ఇన్నొవేషన్, హీలింగ్ ప్రాజెక్టుకు ఏ.జస్వంత్, ఎం.రాజు, పి.వర ప్రసాద్ రెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ సుల్తాన్, ఎం.షరీఫ్, ప్రొఫెసర్ జాహిద్ హుస్సైన్ ఖాన్‌లు ప్రేరణాత్మక ప్రసంగాలు ఇచ్చారు. వారు కాంతి, లేజర్ సాంకేతికతలు తయారీ, పరికరాల ఉపకరణాలు, బయోమెడిసిన్ రంగాలలో వి నూత్న అన్వయాలను వివరించారు.

## విన్నపాలు వినవలె కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే శంకర్

**పట్టా భూములను అసైన్డ్‌గా చూపారు**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు హాజీపల్లి గ్రామస్థుల వినతి**

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** పైలెట్ ప్రాజెక్టు కింద తమ గ్రామాన్ని ఎంచుకొని పట్టా భూములను కాస్తా ప్రభుత్వ అసైన్డ్ భూములుగా మార్చారని,దీంతో చిన్నా, చితక రైతులు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని, బాధిత రైతులకు న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం హాజీపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు సింగారం సుదర్శన్, సీనియర్ జర్నలిస్టు గణేష్ తదితరులతో గ్రామానికి సంబంధించిన బాధిత రైతులతో కలెక్టర్‌ను కలిశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్ ముందు తమగోడు వెళ్లబోసుకున్నారు.
ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్‌తో తెలంగాణ ప్రభుత్వం 2017లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసిందని, ముందుగా హాజీపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొనిరైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించిందని తెలిపారు. అలా కొత్త పాసు పుస్తకాలు తీసుకున్న రైతులలో 29 మందికి చెందిన భూముల స్వభావం పట్టాకు బుదులగా అసైన్డ్ పొలంగా నమోదయ్యిందని, ఈ విషయాన్ని వెంటనే అప్పటి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జరిగిన పొరపాటును గుర్తించి మరుసటి రోజే అవి అసైన్డ్ భూములు కావని, పట్టా భూములేనని ప్రొసీడింగ్స్‌ను ఇచ్చి రైతులకు మరోసారి నూతన పాసు బుక్కులను జారీ చేశారని తెలిపారు.
రెండవసారి పాసు పుస్తకాలు పందిన రైతులు తమ భూములు పట్టా భూములుగా ఉన్నా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా రెవెన్యూ యంత్రాంగం ఆన్‌లైన్ రికార్డులలో భూమి స్వభావం మార్చకుండా అలాగే



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్, హాజీపల్లి రైతులు

వదిలేయడంతో అప్పటి ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌లో మరోసారి ఆభూములు కాస్తాఅసైన్డ్ భూములుగా చూపు తున్నాయన్నారు.
ఈ క్రమంలో తమ భూములు తాము కాపాడుకునేందుకు అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ సంవత్సరాల తరబడి ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అసైన్డ్ భూములుగా నమోదైన రైతులలో ఏ ఒక్కరు భూస్వాములు లేరని, రెండు ఎకరాలలోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులే ఉండడంతో పేద రైతులు డబ్బులు పెట్టి దరఖాస్తులు కూడా చేసుకోలేని పరిస్థితి నెలకొందని కలెక్టర్‌కు వివరించారు. కుటుంబ అవసరాల నిమిత్తం పొలాన్ని అమ్ముకోలేక బయట అప్పులు తెచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు.

## కుల మతాలకు అతీతం.. కల్మషం లేని మనస్తత్వం



అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన ఎజాజ్

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** కులములో ఏముందిరా సోదరా..మతములో ఏముందిరా సోదరా.. మట్టిలో కలిసేటి మనిషి మనిషికి మధ్య బేధం ఏముందిరా.. అని సినీ గేయకవి పింగళి ఎంతో గొప్పగా వర్ణించారు. మట్టిలో కలిసిపోయే మనుషులు సాటి మనిషిని గౌరవించి వారిని వారి అభిప్రాయాలను గౌరవించిన నాడే సమాజానికి మంచి జరుగుతుందని, చిన్ననాడు చదువుకునేటప్పుడు భారతీయులు నా సహోదరులు అంటూ ప్రతిష్ట చేసింది నిజం అవుతుంది అంటాడు బీఆర్ఎస్ యువనేత మహమ్మద్ ఎజాజ్ (అడ్డు). కుల మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమాన్ని రెండవసారి చేపట్టి అందరి దృష్టికిని ఆకర్షించారు. మంగళవారం పట్టణంలోని శ్రీ శివమారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్న బిక్ష ఏర్పాటు చేశారు. అంతకు ముందు చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఎజాజ్ మాట్లాడుతూ హిందూ ముస్లీం భాయి భాయి అని గంగా జమున తహజీబ్ తరహాలో అన్ని కులాలు అన్ని మతాలు కలిసి జీవించడమే భారతీయ గొప్పతనం అని అన్నారు. భారతదేశంలో ముస్లీంలు ఉపవాస దీక్షలతో ఉంటే హిందువులు ఇఫ్తార్ విందును అందజేయడం, అదేవిధంగా హిందువులు స్వామి దీక్ష చేపడితే వారికి అన్న వితరణ చేపట్టడం ఎంతో సత్కార్యమని అభివర్ణించారు. తన దృష్టిలో కులాలు, మతాలు వేరువేరైనా భగవంతుని వేర్వేరు రూపాలతో పిలిచినా అన్ని మత గ్రంథాలు చెప్పే సారం మాత్రం ఒక్కటే అన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. కృష్ణుడు యాదవ కులంలో పెరిగాడని, శ్రీరాముడు క్షత్రియ కులంలో పుట్టాడని వారిద్దరూ సమాజంలో సత్కార్యాలు చేసి భగవంతులు అయ్యారని అన్నారు. నిమ్నజాతిలో పుట్టిన అరుంధతి పరమ పతివ్రతా శిరోమణిగా తారామండలంలో శాశ్వత స్థానాన్ని పొందిందని, శబరి తన భక్తి ప్రవత్తులతో శ్రీరాముడి కరుణకు పాత్రురాలై నదిగా మారి యుగాల తర్వాత యూడా జీవిస్తుందని గుర్తుచేశారు. భారత భాగవత, రామాయణ గాధలను అత్యద్భుతంగా వివరించగలిగిన ఈ సమాజంలోని గొప్ప వ్యక్తులే తనకు ఆదర్శమని మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పట్టణ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, కౌన్సిలర్లు జి.టి.శ్రీనివాస్, చింటు ప్రతాప్ రెడ్డి, నాయకులు సుధీర్, అర్జున్ లక్ష్మణ్, నిజాం, కావలి భాస్కర్, పవన్ సింగ్, చెర్క శివ, అంతారం పాండు, పినమోని గోపాల్, శివకుమార్, అంజి, లడ్డు, ప్రదీప్, దేవేందర్, చింటు, సమీంపాల్గొన్నారు.


## కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు

**.ఏసుక్రీస్తు బోధనలు ,ఆరాధనలతో మార్మోగిన చర్చిలు**

**తలకొండపల్లి,డిసెంబరు24 ప్రభాతవార్త :** :మండల కేంద్రంలోని కులమతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాస్టర్లు సత్య రాజు తో పాటు 4 మండలాల పాస్టర్లు పూల బొక్కేనులు అందజేసి స్వాగతం పలికి ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని న్యాజేరు సలేం గాల్ఫ్ చర్చి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ విందు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, సమాధాన ఆత్మీయ సహవాస పాస్టర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ విందు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్ధన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీస్తు పుట్టక గురించి సందేశాన్ని అందించారు. పాపులను రక్షించుటకు ఏసుక్రిస్తు ఈ లోకంలోకి వచ్చాడని అన్నారు. ఈ లోకంలో ప్రతి ఒక్కరూ ఇతరులపై ప్రేమతో మెలగాలని, శాంతిని నెలకొల్ప డానికి మాత్రమే ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చాడని తెలిపారు,ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ఎంతో వైభవంగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరురులతో కలిసి డిన్నర్ చేస్తారని చెప్పారు. విందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు.నేతలు చర్చిలకు వెళ్లి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నజరేతు చర్చిలో కానుకలు పంపిణీ చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా లోని 4 మండలా కేంద్రాలు, గ్రామాల్లోని చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహ,మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్, అజీజ్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, డిగ్రీ కృష్ణయ్య, కే నర్సిరెడ్డి, రఘు రాములు, డైరెక్టర్లు అంజయ్య గుప్తా, చర్ల వెంకట్ రెడ్డి,అజీమ్. పార్టీ నాయకులు రవీందర్ యాదవ్, చెన్నకేశవులు, ఆరిపు, యాదగిరి, నరసింహ, పాస్టర్లరు వినయ్ కుమార్, సుజన కుమార్, ఆనంద్, జీవనరత్నం, ఆశీర్వాదం, లక్ష్మణ్ నాయక్, సఫియా బేగం,ఆరోగ్యం పాల్గొన్నారు

## భగవంతుడు ప్రసాదించింది నలుగురితో పంచుకోవాలి : డా. కె.వి.రమణాచారి

**నాంపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :**
భగవంతుడు ప్రతీఒక్కరికి ఏదో ఒక అవకాశం తప్పకుండా ఇస్తాడని, ఆర్థికంగా మనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సామాజిక బాధ్యతగా దాన్ని ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలతో పంచుకోవడంలో ఉన్న ఆనందం, తృప్తి మరెక్కడా దొరకదని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రస్తుత భగవంతుని నిత్యం పూజించుకునే ధనుర్మాసంతోపాటు క్రిస్మస్, సంక్రాంతి పర్వదినాల్ని పురస్కరించుకొని పేదవాళ్లకి పరబ్రహ్మ స్వరూపమైన అన్నంతో కడుపునింపి ఆనందాన్ని కళ్లల్లో చూడాలన్న సద్భావనతో నిత్యావసరాలతో కూడిన కెవిఆర్ కిట్‌లను అందజేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు



నిరుపేదలకు నిత్యావసర కెవిఆర్-కిట్‌లను అందజేస్తున్న రమణాచారి, నాగేశ్వరరావు తదితర అతిథులు

కార్యాలయంలో మంగళవారం ఉదయం కుల మతాలకు అతీతంగా సుమారు 50మంది నిరుపేదలకు నాగేశ్వరిదేవి, భరత్, కొల్లి నాగేశ్వరరావు తదితరులతో కలిసి నిత్యావసర సరుకులతో కూడిన కెవిఆర్ కిట్‌లను అందజేసి పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కద్తాల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త : కడ్తల్ మండలం చరికొండ గ్రామంలో రేషన్ డీలర్ బుగ్గమ్మ భర్త మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు. కడ్తాల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మలే సుజాత మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, శేఖర్, వెంకటయ్య గౌడ్, కృష్ణ, దశరథ్, తదితర డీలర్లు అందరూ కలిసి, మల్లయ్య సతీమణి బుగ్గమ్మకు రూ" 10000/ వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినారు. వారి కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు చేస్తామని కడ్తల్ మండల రేషన్ డీలర్ల కమిటీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారు అన్నారు.

## గ్లోబల్ స్కూల్లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్



విద్యార్థులు రూపొందించిన పరికరాలను సందర్శిస్తున్న ముకుంద అశోక్

**పరిగి రూరల్,డిసెంబర్ 24, ప్రభాతవార్త:** నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా మంగళవారం పరిగి పట్టణంలోని గ్లోబల్ స్కూల్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన పరికరాల్ల సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్, గ్లోబల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ సయ్యద్‌ముజీబ్, గ్లోబల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆయేషా హమీద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల వివాహానికి బహుమానం కల్యాణలక్ష్మి షాదీముబారక్ ఎమ్మెల్యే యాదయ్య



**నవాబుపేట డిసెంబరు 24,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఆడపిల్లల వివాహానికీ అంధిస్తున్న ఆర్థిక సహాయం ప్రభుత్వం తరపున బహుమా నమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో 85 మందికీ కళ్యాన లక్ష్మి, షాదీముభారక్ చెక్కులను అందజేశారు. ఈ సంర్భంగా ఆయన మాట్లడుతూ పేదలకు తమ ఆడకూతుళ్ళ వివాహం గుదిబండగా కాకూడదని వారికి అండగా ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక సహాయం అంధిస్తున్నట్లు చెప్పారు. ఈ సహాయం పొందిన వారందరు నిధులను సరైనా విధంగా సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఈఆర్థిక సహాయం అందు తుందని ఏలాంటి పైరవీలు చేయకూడదని హితవు చెప్పారు. అలస్యమైనా సహాయం అందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయరాం, ఉప తహశీల్దార్ శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకట య్య, బీ బ్లాక్ అధ్యక్షుడు పోలీసు అధికార ప్రతినిధి సామ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, మహేందర్‌రెడ్డి, వడ్డె రాములు, ఎనుగుల నర్శింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కందాడ నర్సిం హారెడ్డి, పీ ప్రభాకర్‌రెడ్డి, ఆశోక్, రాములు, పాల్గోన్నారు.

**క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి, ఎస్సై అబ్దుల్ గఫార్.**

**కోట్‌పల్లి,డిసెంబరు 24,ప్రభాతవార్త;** క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని కోట్‌పల్లి ఎస్సై అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో విలేకర్లు సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. సాటి మనుషుల పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం అవధులేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ట క్షమగుణం... ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని క్రీస్తు బోధనలు అన్నారు. మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తుయన్నారు. ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ దేవుడి అశీస్సులు లభించాలన్నారు. మండల క్రిస్టియన్ సహోదరులకు ప్రతి ఒక్కరికి క్రీస్మస్ శుభాకాంక్షలని వారు పేర్కొన్నారు,

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు నిలిపివేత

**ఎఇఓ సందీప్**

**కోట్‌పల్లి,డిసెంబరు 24,ప్రభాతవార్త;** క్రిస్మస్ పండుగ సందర్భంగా 25, ప్రభుత్వ సెలవు ఉన్నందున సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు నిలిపివేయడం జరుగుతుందని ఏఈఓ సందీప్ తెలిపారు. అదే విధంగా అన్ని కాటన్ మిల్లులు స్టాక్స్ ఎక్కువ ఉన్నందున ఈనెల 26,న కుడా పత్తి కేంద్రాలు నిలిపివేయడం జరుగుతుందని రైతులు గమనించాలని వారు పేర్కొన్నారు.

## బిజెపితోనే దేశ అభివృద్ధి

**- చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**

**-బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక**



**అత్తాపూర్ డిసెంబరు24,ప్రభాతవార్త :**
బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడం మల్లారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ లోని బూత్ నంబర్ 201 బిజెపి పోలింగ్ బూత్ కమిటీని శక్తి కేంద్రం ఇంచార్జ్ కవేలిగుడం బాలకృష్ణ ఆధ్వర్యంలో నియమించారు. బూత్ అధ్యక్షులుగా నియమితులైన పొట్ట అనిల్ కుమార్ కి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడం మల్లారెడ్డి శాలువాతో సన్మానించి నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్,లాభార్తి ప్రముఖ్‌గా ఎర్ర రమేష్ బాబు, మన్ కీ బాత్ ప్రముఖ్‌గా శ్రీనివాస్, వాట్సప్ గ్రూపు ప్రముఖ్‌గా భాగ్య,బిఎల్ఏగా ఎర్ర హరినాథ్, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, అరుణ్, మహేందర్, పవన్, పద్మ, సుధాలను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నారగుడం మాల్లారెడ్డి మాట్లాడుతూ...బిజెపి బలోపేతానికి బూత్ కమిటీ సభ్యులు కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని రాబోయే రోజులు తెలంగాణలో బిజెపి అధికారంలో రాబోతుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల జగన్, డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పొట్ట గాయత్రి కార్యకర్తలు బస్తీ వాసులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ జయరాం

**నవాబుపేట డిసెంబరు24,ప్రభాతవార్త:**పండగలనుశాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మండల తహశీల్దార్ జయరాం సూచించారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని చిట్టిగిద్దలో మిని క్రిస్మస్ వేడు కలను నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఏకత్వంలో భిన్నత్వంలా ప్రజలు జీవిస్తున్న నేపథ్యంలో ప్రతిపౌరుడు చట్టాలకు లోబడి జీవించినపుడు ఏలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. సర్వమత సామరస్యంగల గోప్పదేశం మదని అన్నారు. ప్రజలందరు శాంతి సామరస్యంగా మెలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పండగ కమిటీ అధ్యక్షుడు జేమ్స్, ప్రధాన కార్యదర్శి సుగుణాకర్, సంయుక్త కార్యదర్శులు రమేష్, ఏలియా, పాష్టర్ భాస్కర్, ఆయా గ్రామాన పాస్టర్లు పాల్గోన్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**జిల్లెడుచౌదరిగూడ, డిసెంబరు 24,(ప్రభాతవార్త):** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సిపిఐ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మోది ప్రభుత్వం పారిశ్రామిక వెత్తలకు కొమ్ము కాస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య, లింగం, కృష్ణ, ఫబ్బీర్, చోటేమియా, పాపయ్య, ఈదమ్మ, బాలయ్య, అనిత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు..

**శంకర్‌పల్లి, డిసెంబరు 24, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15 వార్డుకు చెందిన పలువురు బీజీపీలో చేరారు.. పట్టణానికి చెందిన ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆయా వార్డులకు చెందిన 50మంది యువత మంగళవారం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ ప్రజలసంక్షేమం కోసం పనిచేస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యాలరీలపేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, ఆడెపు నర్సింలు, మున్నూరు లోకేష్, మంగలి రాము, మంగలి ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి,బొమ్మన్న సత్యనారాయణ, కావలి మహేష్, అయ్యవారి ప్రవీణ్, చందిప్ప శేఖర్, సాయి ప్రసాద్, సతీష్, ఉన్నారు.

## సిపిఎం కార్యదర్శిగా బుట్టి బాలరాజ్ ఎన్నిక



కందుకూరులో జరిగిన సిపిఎం పార్టీ 7వ మహాసభలకు హాజరైన పార్టీ ప్రతినిదులు

**కందుకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కందుకూరు మండల సిపిఎం పార్టీ మండల సెక్రెటరీగా కామ్రేడ్ బుట్టి బాలరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కందుకూరు మండల పార్టీ 7 వ మహాసభలు మండల కేంద్రంలోని కామ్రేడ్ కొమ్మగళ్ళ బిక్షపతిభవన్‌అవరణలో మంగళవారం జరిగాయి. పార్టీ సెక్రటరేట్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, సభ్యులు జగదీష్ ముఖ్య అథిదులుగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా మండలంలోని పార్టీవివిదకమిటీల ప్రతినిదులు హాజరైనారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలవలన ప్రజలుతీవ్ర ఇబ్బందుల పడుతున్నారని కార్మికులకు, కర్షకులకు భద్రత కరువైందని అందోళన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడవలసిన సమయం అసన్నమైందని దానికి సిపిఎం పార్టీ ముందుండి పోరాడుతుందని పేర్కోన్నారు. ఈ సందర్బంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన బాలరాజ్ మాట్లాడుతు పార్టీ ప్రతినిదులు తనపైన నమ్మకంతో మండల బాధ్యతను అప్పగించి బాద్యతను పెంచిందన్నారు. నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ప్రతిష్టతకు అభివృద్ధికి శక్తివంచన లేకుండాపనిచేస్తానని పార్టీ గ్రామకమిటీలు, అనుబంద కమిటీల సమన్వయం సహకారంతో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధిష్టానం సూచనమేరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల కర్షకుల హక్కుల సాధనకుఎర్రజెండా సాక్షగాఅమరుల పోరాటాల స్ఫూర్తిగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా పూర్తిస్తాయి మండల కమిట నిప్రకటించారు. కమిటీ సభ్యులుగా రావిచెట్టు చందు. అంకగళ్ళ కుమార్, బుడ్డీరపు శ్రీనివాస్, నర్సింహ్మా, కెకృష్ణ,కె నరసింహ్మా, శ్రీశైలం, ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డి రాంచందర్, శ్రీరాములు పాల్గొన్నారు.

## ఘనంగా పెరియార్ వర్ధంతి



తలకొండపల్లిలో పెరియార్ వర్ధంతి కార్యక్రమంలో దళిత నాయకులు

**తలకొండపల్లి డిసెంబర్ 24 ;ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు సామాజిక తత్వవేత్త పెరియర్ 51 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెరియార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరియార్ మార్గాన్ని ఉంచుకొని దళిత బహుజన బలహీన వర్గాల ప్రజలు చైతన్యం కావాలని ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లి చీకటిలో వెలుగులు నింపేందుకు కృషి చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ లలిత జ్యోతయ్య, నాస్తిక సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ నరసింహ, నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు కుమార్, చంద్రయ్య, నరసింహ యాదయ్య తదితరులున్నారు



తూంకుంటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం



నిరసన ర్యాలీలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు



నిరసన వ్యక్తంచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కేంద్ర మంత్రి అమిత్‌షా తీరును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

**శామీర్‌పేట, డిసెంబరు 24, ప్రభాతవార్త** :కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీరును ఖండిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్‌మిటీ అధ్యక్షులుఎస్.హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ఎం. సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, కొలను హనుమంతరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, వివిధ మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, పి.లక్ష్మినారాయణ, గిరి, వి.మురళీగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ధర్మారెడ్డి, మల్లేశ్‌యాదవ్,కె.రమేశ్,శశాంత్,పలువురు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**ఆదిభట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిపై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా గారి అనుచిత వాక్యాలు చేయడాన్ని నిరసిస్తూ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి గారు మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథరెడ్డి యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు బ్లాక్ మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు మాజీ జడ్పీ చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలుసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధం సంఘాల శ్రేణులు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ ద్వారా బీఎస్పీ వినతిపత్రం

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** పార్లమెంటు సాక్షిగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హేళన చేస్తూ మాట్లాడిన తీరుపై బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారని, అందులో భాగంగానే జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు ఆధ్వర్యంలో బడంగ్‌పేట్‌లో నిరసన ర్యాలీ చేపట్టినట్లు బీఎస్పీరంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్, బడంగ్‌పేట్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్రకార్యదర్శి జగన్, జిల్లా కార్యదర్శి నితిన్ కిశోర్, సంపత్, యాదన్న, టపా కృష్ణ, కేతావత్ బహుగుణ, షాద్‌నగర్ తాలుకాసొంటె శ్రీనివాస్, కార్యదర్శి ఎర్ర రాధాకృష్ణ, మండల అధ్యక్షుడు శివగళ్ల ఆంజనేయులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు నీరటి రాజు, యాపచెట్టు యాదగిరి, మర్రి శివకుమార్, జయప్రకాశ్, కొండేటి శరత్, జిల్లా మహిళా నాయకురాలు కంబాలపల్లి శాంత, తదితరులు పాల్గొన్నారు. కే..టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్

**పెద్దేముల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్‌డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ళ గోపాల్, పెద్దెముల్, గోపాల్‌పూర్,బుద్దారం గ్రామాల కాంగ్రెస్ కమిటిఅధ్యక్షులు డివై నర్సిములు, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, బిసిసెల్ కార్యదర్శి ఆనంద్‌చారీ, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పడగల్లరాజు, డైరెక్టర్ ఏక్బాల్, బ్యాగరి మల్లెశం, పడగల్ల రవి, సాయిబాబా, మహబూబ్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే
మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

.. **మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త**బాబాసాహెబ్, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే పదవి నుంచిబర్తరఫ్ చేయాలని,బహిరంగక్షమాపణచెప్పాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏఐసిసి పిలుపు మేరకు దేశవ్యాప్తంగ కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపుతూ రాష్ట్రపతికి పంపటానికి వినతిపత్రాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో కలిసి ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ఎం.సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గాల నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, భూపతిరెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, జిల్లాలోని పలు మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జైస్వరాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మర్ల ఆంజనేయులు
### ఆర్డీవో, తదితర అధికారులకు ఫిర్యాదు

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** వృక్షో రక్షితి రక్షిత: అనే శ్లోకం మనకు చెట్లు మరియు వాటి మహత్తును గుర్తు చేస్తుంది. చెట్లు మన జీవితానికి ఆక్సీజన్‌ను అందించి, మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. కానీ మారుతున్న కాలంలో అభివృద్ధి పేరుతో చెట్లను నరికివేయడం పరిపాటిగా మారిపోయింది. షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని 15వ వార్డు కోర్టు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు దగ్గర ఉన్న ఏళ్ల నాటి మహావృక్షాన్ని నేలమట్టం చేశారని జై స్వరాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మర్ల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. 15వ వార్డు కౌన్సిలర్ మానస యాదగిరి (చిన్న) దగ్గరుండి చెట్టును నరికివేశారని, తెలంగాణలో వన సంరక్షణ చట్టం 1980 ప్రకారం అనుమతి లేకుండా చెట్లను నరికితే జైలు శిక్ష లేదా జరిమానా, లేదా రెండూ విధిస్తారని మర్ల ఆంజనేయులు అన్నారు. కానీ ఎలాంటి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మహావృక్షాన్ని నేలమట్టం చేయడంతో పర్యావరణ శాఖ, అటవీ శాఖ, పోలీసులకు జై స్వరాజ్ పార్టీ ఇంచార్జి మర్ల ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా చెట్లను పెంచాలి కానీ ఏళ్ల నాటి ఆనవాళ్లను లేకుండా చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్ల మహావృక్షాన్ని కేవలం కొందరి స్వప్రయోజనాల కోసం నేలమట్టం చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇళ్ల కోసం, రోడ్డు కోసం ఇలా అనేక విధాలుగా అనేక చోట్ల చెట్లు అడ్డుగా ఉన్నాయంటూ వాటిని ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా నరికిస్తున్నారని, ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన మహా వృక్షాన్ని నిరికివేసిన తీరుపై మండిపడ్డారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు డిమాండ్ చేశారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న
జై స్వరాజ్ పార్టీ ఇంచార్జి మర్ల ఆంజనేయులు

# రైతుల సమస్యలపై సమాచారం కోరిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి



డీఏఓ కు వినతిపత్రం ఇస్తున్న దిశా కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

**వికారాబాద్ రూరల్,డిసెంబరు 24, ప్రభాతవార్త:** జిల్లాలోని రైతుల సమస్యలపై పూర్తి సమాచారం ఇవ్వాలని దిశా కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని లిఖిత పూర్వకంగా కోరారు. మంగళవారం వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన ు కలిసి లిఖితపూర్వ లేక అందించడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో రైతులకు ఇచ్చిన యూరియా, డీఏపీ మొత్తం ఎన్ని బ్యాగులు, ఏ ఏ సంస్థ ద్వారా ఎంత యూరియా డిఎపి, మొత్తం రైతులకు పంపకం జరిగింది ఎంత, రైతులకు దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎంత సబ్సిడీ వచ్చిందని లేఖలో పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం రైతుల పై ఖర్చు చేసిన డబ్బులు ఎన్ని, అందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత అని వివరాలు కోరారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి 6వేల రూపాయలు, ప్రధానమంత్రి సహాయం కింద ఎంత మంది రైతులకు అందింది, ఎన్ని రోజులు దీని కట్ ఆఫ్ ఏమైనా ఉందా,కొత్తగా రైతుల నుండి అర్జీలు ఏమైనా వచ్చాయా, ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా అనే వివరాల పై సమాచారం ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో పామాయిల్ మొక్కలని ఏమైనా సాగు చేస్తున్నారా, దీనికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా రైతులను ప్రోత్సహించడానికి ఏమైనా ఆర్థిక సాయం రైతులకు అందుతుందా, రైతులు పాలీ హౌస్, గ్రీన్ హౌస్, వైట్ హౌస్ లాంటివి ఏవైనా అప్లికేషన్స్ అందించారా, మన వికారాబాద్ జిల్లాలో మొత్తం ఎన్ని పాలీహౌస్ లు ఉన్నాయి వాటికి ఇప్పటి వరకు ఎంత సబ్సిడీ అందింది అని దీనిపై సంపూర్ణ నివేదిక ఇవ్వాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## ఘనంగా స్కూల్ వార్షిక స్పోర్ట్స్ డే కార్యక్రమం




అబ్దుల్ మాలిక్ మెమోరియల్ స్కూల్ స్కూల్ ఆన్యువల్ స్పోర్ట్స్ డే

**షాద్‌నగర్, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ప్యారడైజ్ కాలనీలో గల అబ్దుల్ మాలిక్ మెమోరియల్ స్కూల్ ఆవరణలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ ఆన్యువల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ అబ్దుల్‌మన్నాన్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంగా ధృఢంగా ఉండేందుకు దోహదపడతాయని, విద్యార్థుల ఎదుగుదలకు, అభివృద్ధికి క్రీడలుచాలా అవసరమని, క్రీడల వల్ల నాయకత్వం, క్రమశిక్షణ, జవాబుదారీతనం, సహనం,ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో విద్యార్థులకు సహాయపడతాయని అన్నారు .విద్యార్థులకు చదువుతోపాటు ఆధ్యాత్మికబోధన చాలా ముఖ్యమని అన్నారు .కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## భూమిరత్న అవార్డు అందుకున్న విజయారెడ్డి..



అవార్డు అందుకుంటున్న విజయారెడ్డి

**షాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** :జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం పట్టణంలో రైతు సహాయ వేధిక ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో షాబాద్ మండలం ఆస్పల్లిగూడెం గ్రామానికి చెందిన గోసంరక్షకురాలు ఎలుగంటి విజయారెడ్డికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మినారాయణ చేతుల మీదుగా భూమి రత్న అవార్డుతో పాటు ప్రశంసా పత్రం, షీల్డ్‌తో బహుకరించి సత్కారించారు. ఎలుగంటి విజయారెడ్డి ప్రధానోపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఉద్యోగ విరమణ తర్వాత మూగజీవులైన గోవులను సంరక్షణ చేస్తూ నేటికి 70 దేశి గోవులను పెంచి సంరక్షిస్తున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పనిచేస్తున్న రైతు సహాయ వేదిక ఆమె సేవలను గుర్తించి భూమిరత్న అవార్డును అందజేశారు. ఈకార్యక్రమంలో రైతు సహాయ వేదిక వ్యవస్థాపకులు నరేంద్రస్వరూప్, సత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా రైతు సేవా కోఆర్డినేటర్ కుడుముల వెంకట్‌రాంరెడ్డి, ప్రకృతి వ్యవసాయ శిక్షకులు టి.నాగరాజు, యల్లారెడ్డి, కసిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**షాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త :**స్వామియే శరణం అయ్యప్ప అంటూ కేసారం గ్రామం మర్మోగింది. షాబాద్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంగలి చెన్నయ్య గృహంలో గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పీసరి సురేందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, నాయకులు పీసరి వెంకట్‌రెడ్డి, వేణు, యాదగిరి, బుచ్చయ్య, స్వాములు ఉన్నారు.

## ఘనంగా పెరియార్ రామస్వామి వర్ధంతి....

**షాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** :ద్రావిడ ఉద్యమ పితామహుడు, తమిళనాడులో లింగ,కుల అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గొప్పవరని తెలంగాణ జనసమితి చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ నాగని రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌గూడ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దూంరి పాండు, మాజీ సర్పంచ్ పెంటయ్య, నాయకులు వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి



నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**షాబాద్, డిసెంబరు24, ప్రభాతవార్త :**ప్రతిపల్లెలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో 214బూత్ కమిటీలు వేశారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా దాదె రమేష్, కార్యదర్శి దాదె భిక్షపతి, సభ్యులుగా రమేష్, రామకృష్ణ, సునీల్, మల్లేష్, రఘురాం, శివ, శ్రీకాంత్, ఆశోక్,శ్రీశైలంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రధాన మంత్రినరేంద్రమోడీఆధ్వర్యంలో దేశంఅభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, ప్రతిపల్లెలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేష్, పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్‌యాదవ్, శ్యాం, శ్రీనివాస్, గ్రామస్థులు ఉన్నారు.

## భాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థికసాయం



**పెద్దేముల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ఉంటు తనవంతు ఆర్థిక సహాయం చేస్తున్న అపద్బాంధవుడు కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి అని పలువురు కొనియాడుతున్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన వడ్డె అనంతయ్య మృతిచెందడంతో వారి కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలకు అండగాఉంటు వారికి ఆర్థిక సహాయం చేస్తు తానున్నని భరొసా కల్పించడం అభినందనీయమని అన్నారు. మానవత్వానికి, మంచితనానికి మారుపేరుగా ఎస్.నారాయన్‌రెడ్డి నిలిచారని పలువురు అభినందనలు తెలిపారు. భాధిత కుటుంబానికి పరామర్శించి సంతాపం తెలిపిన వారిలో యండి మైపూస్,పీటర్ యాదప్ప, రాజు, ఎల్లప్ప, అనంతయ్య, శివప్ప, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.